

- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికార యాంత్రాంగం
- పోలింగ్ కేంద్రాలకు సామగ్రి తరలింపు
- జిల్లావ్యాప్తంగా 54 పోలింగ్ కేంద్రాలు
- ఓటువేయనున్న 18,151 మంది ఓటర్లు
- పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాల ద్వారా నిఘా
- కేంద్రాల వద్ద భారీ బందోబస్తుకు పోలీసుశాఖ చర్యలు



• పోలింగ్ సామగ్రిని తరలిస్తున్న అధికారులు, సిబ్బంది

నేడే ఎమ్మెల్సీ పోలింగ్

కామారెడ్డి, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. ఈ పోలింగ్‌కు సంబంధించి అధికార యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రం నుంచి పోలింగ్ సామగ్రి ఎన్నికల అధికారులు సిబ్బంది ఆయా కేంద్రాలకు తరలించారు. పోలింగ్ రోజు ఉదయం 6గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ ముగిసేవరకు పోలీసు శాఖ 144 సెక్షన్‌ను అమలు చేయనుంది. కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుశాఖ భారీ బందోబస్తును ఏర్పాటుచేయనున్నారు.

జిల్లాలో మొత్తం 54 పోలింగ్ కేంద్రాలు

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు అధికార యంత్రాంగం పూర్తిఏర్పాట్లు చేసింది. జిల్లావ్యాప్తంగా మొత్తం 54 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గానికి 29 పోలింగ్ కేంద్రాలలో 16,410 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులవి 11,616, స్త్రీలవి 4793,1 థర్డ్ జండర్ ఓటరు ఉన్నాయి. ఉపాధ్యాయ నియోజకవర్గంలో 25 పోలింగ్ కేంద్రాలు ఉండగా వీటి పరిధిలో 2011 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1307 పురుషుల ఓట్లు ,704మహిళ ఓట్లు ఉన్నాయి. ఇలా మొత్తం ఈ ఎన్నికల్లో మొత్తం 18,151 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.

డివిజన్ల వారిగా పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలు

పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కామారెడ్డి డివిజన్ పరిధిలో 10 మండలాల్లో 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా వీటి పరిధిలో మొత్తం 9,350 ఓట్లు ఉండగా ఇందులో పురుషులవి 6,271, మహిళ లవి 3,078 ఓట్లు, ఒక థర్డ్ జండర్ ఓటు ఉన్నాయి. ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో నాలుగు మండలాల్లోని నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా వీటి పరిధిలో 2,655 ఓట్లు ఉండగా ఇందులో పురుషులవి 2022 ఓట్లు, మహిళలవి 633 ఓట్లు ఉన్నాయి. బాన్సువాడ డివిజన్‌లో 11మండలాల పరిధిలో 11 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేయగా వీటి పరిధిలో 4,405 ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులవి 3,323 ఓట్లు, మహిళలవి 1,082 ఓట్లు ఉన్నాయి.

కామారెడ్డి డివిజన్‌లో 10 పోలింగ్ కేంద్రాలు

ఉపాధ్యాయ నియోజకవర్గంలోని కామారెడ్డి డివిజన్ పరిధిలో 10 మండలాల్లో 10 పోలింగ్ కేంద్రా లను ఏర్పాటు చేయగా వీటి పరిధిలో 1,331 ఓట్లు ఉన్నాయి. ఇందులో పురుషులవి 824, మహిళలవి 507 ఉన్నాయి. ఎల్లారెడ్డి డివిజన్‌లో నాలుగు మండలాల్లో 4 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేయగా మొత్తం 163 ఓట్లున్నాయి. ఇందులో పురుషులవి 109, మహిళలవి 54 ఓట్లు ఉన్నాయి. బాన్సువాడ డివిజన్‌లో 11 మండలాల్లో 11పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేయగా మొత్తం ఓట్లు 517 ఉండగా ఇందులో పురుషులవి 374, మహిళలవి 143 ఓట్లు ఉన్నాయి.

264 మంది పోలింగ్ అధికారులు, సిబ్బంది

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మొత్తం 264 మంది అధికారులను, సిబ్బందిని నియమించారు. 8 రూట్లలో 54 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేయగా ఎన్నికల నిర్వహణకు 48మంది ప్రిసైడింగ్ అధికారులు, 48 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు నియమించారు. 116 మంది ఓపీఓలను 54 మంది మైక్రో పరిశీలకులను ఏర్పాటుచేశారు. వీరందరికి ఇదివరకే వివిధ దశలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరంతా బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రం నుంచి ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన సామాగ్రిని తీసుకుని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు.

కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు

పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు. 8 రూట్‌లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, 8 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, పోలింగ్‌బూత్ వద్ద స్టాటిస్టికల్ సిబ్బందిని నియమించారు. నలుగురు డీఎస్పీలు, 8 మంది సీఐలు, 33 మంది ఎస్‌ఐలు, ఏఎస్‌ఐ, హెడ్‌కానిస్టేబుల్‌లు 58మంది, కానిస్టేబుళ్లు 174మంది, హోమ్‌గార్డ్సు 35 మొత్తం పోలీసు అధికారులు, సిబ్బంది 312మంది పటిష్టమైన బందోబస్తు పర్యవేక్షణ చేయనున్నారు. సెల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్‌బూత్‌లలోకి అనుమతి లేదు. 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉన్నందున 100, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియామవళి ప్రకారం ఆంక్షలు విధించారు.



ఎన్నికల సిబ్బందికి సూచనలు చేస్తున్న కలెక్టర్

నిబంధనల ప్రకారం ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

» ఎన్నికల అధికారులతో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డిటౌన్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఎంఎల్‌సీ ఎన్నికలు సజావుగా నిబంధనల మేరకు నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈనెల 27న జరగనున్న మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. 8రూట్లలో 54 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నిలు నిర్వహించడ జరుగుతుందని తెలిపారు. పోలింగ్‌సిబ్బందికి అందించిన పోలింగ్ మెటిరియల్‌ను పరిశీలించుకోవాలని తెలిపారు. బ్యాలెట్ పత్రాలు, మెటిరియల్, బ్యాలెట్ బాక్స్ తదితరసామాగ్రిలను భద్రంగా పోలింగ్ కేంద్రాలకు తీసుకుని వెళ్లాలని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్‌లు విక్టర్, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డీఓ ప్రభాకర్, సీపీఓ రాజారాం పలుశాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



ఏర్పాట్ల గురించి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

కందకుర్తి త్రివేణి క్షేత్రానికి
భక్తుల తాకిడి
.... వివరాలు 7లో



6

ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి
• సబ్ కలెక్టర్ కిరణ్మయి

రోకలితో బాది తల్లిని చంపిన కొడుకు
• పిట్లంలో ఘటన
8

సాగునీరు ఇచ్చి మా పంటలను కాపాడండి



26వ డిస్ట్రిబ్యూటర్ కాలువ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

• రైతుల అధికారులకు వేడుకోలు

బీర్కూర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): వరి పంటలకు సాగునీరు అందడం లేదని, పంటలు ఎండిపోయేలా ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగునీరు అందించేలా చర్యలు చేపట్టి తమ పంటలను కాపాడాలని అధికారులను రైతులు వేడుకుంటున్నారు. బీర్కూర్, తిమ్మాపూర్, మల్లాపూర్ గ్రామాలకు చెందిన రైతులు బుధవారం 26వ డిస్ట్రిబ్యూటర్ కాలువ వద్దకు చేరుకున్నారు. తూము నుంచి తక్కువ నీరు విడుదల చేయడం తో చివరి ఆయకట్టిన ఉన్న తమ పంట పొలాలకు నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాంసాగర్ ప్రధానకాలువ ద్వారా సాగునీరు విడుదల చేస్తున్నారని తెలిపారు. అయితే 26వ డిస్ట్రి బ్యూటర్ కాలువ తూము షట్టర్ రెండు అడుగులు మాత్రమే ఎత్తడంతో నీరు తక్కువస్థాయిలో సర ఫరా అవుతోందన్నారు. దీంతో పంటలక నీందక వరి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. కనీసం ఐదు అడుగుల ఎత్తితే పంటలకు సాగు నీరు అందుతుందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి షట్టర్ ఐదు అడుగులు ఎత్తి పంట పొలాలకు సాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

క్రీడలతోనే ఆరోగ్యం..!

» ఆటలతో విద్యార్థుల ఆరోగ్యం మెరుగు » ప్రైవేట్ విద్యాసంస్థల్లో కనిపించని క్రీడా మైదానాలు
» క్రీడలకు దూరమవుతున్న చిన్నారులు » అమలుకు నోచుకోని జీవో 63



కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి26 (ఆంధ్రజ్యోతి): ఏవయస్సులో ఆడుకోవాల్సిన ఆటల ఆ వయసులోనే ఆడుకోవాలంటారు పెద్దలు. కానీ ఈ తరం చిన్నారులు ఆటలకు దూరవుతున్నారు. ఇలా అనడం కంటే తల్లిదండ్రులే పిల్లలను పరోక్షంగా ఆటలకు దూరం చేస్తున్నారనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థలో ఆటపాటల గురించి అసలు పట్టించుకోవడం లేదు. కొన్ని పాఠశాలల్లో క్రీడల ఊసెత్తడం లేదు. మారుతున్న తల్లిదండ్రుల దృక్పథానికి తోడు విద్యను వ్యాపారంగా మలుచుకుంటున్న ప్రైవేట్ పాఠశాల క్రీడా వసతులు లేకుండా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. దీనికారణంగా విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి తగ్గుతోంది. ఆసక్తి ఉన్న పాఠశాలల్లో క్రీడమైదానాలు ఉన్న ఆడుకునే పరికరాలు ఉండడం లేదు. దీంతో విద్యార్థులు పుస్తకపఠనానికే పరిమితమవుతున్నారు.

80శాతం ప్రైవేట్ పాఠశాలల్లో క్రీడల ఊసేలేదు

జిల్లాలోని చాలా పాఠశాలల్లో క్రీడమైదానాలు లేవు. 80 శాతం ప్రైవేట్ పాఠశాలల్లో అసలు క్రీడమైదానాలు లేవంటే నమ్మశక్యం కాదు. రోజుకు ఒక గంట క్రీడలు ఆడించనిపాఠశాలలు పదులసంఖ్యలోనే ఉన్నాయి. ఎప్పుడు చూసిన స్టడి అవర్ అంటు పిల్లలపై ఒత్తిడి తెచ్చే పాఠశాలలే ఎక్కువ. ఇటు తల్లిదండ్రులు బిడ్డలు మంచి మార్కులు సాధిస్తే చాలు అనుకుంటున్న కారణంగా విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం సన్నగిల్లుతోంది. జిల్లాకేంద్రంలో 10లోపు పాఠశాలలోనే క్రీడ మైదానాలు ఉన్నాయి. వాటిల్లోనూ ఆడుకునేందుకు అన్నిరకాల వసతుల్లేవు. కొన్ని పాఠశాలల్లో అపార్ట్‌మెంట్‌లలో, మరికొన్ని పాఠశాలలు ఇరుకుగా ఉండే ప్రాంతాల్లో ఉన్నాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించే జోనల్, జిల్లాస్థాయి క్రీడపోటీల్లో ప్రైవేట్ పాఠశాలల నుంచి పాల్గొనే క్రీడాకారుల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. అరకొరగా పాల్గొనే క్రీడాకారులంతా స్వతహగా ఆసక్తితో పాల్గొనే వారు కావడం గమనార్హం. ఇటీవల పలువురు విద్యార్థులు చిన్నపాటి విషయాలకే ఆందోళన చెందుతూ గుండె సంబంధిత వ్యాధిల బారిన పడుతుండడం జిల్లాలోని ఆయా చోట్ల కన్పిస్తోంది. కేవలం చదువు అంటూ తీవ్ర మానసిక వేదనలకు గురిచేస్తున్న పలు ప్రైవేట్ పాఠశాలలు శారీరక శ్రమ కలిగేలా క్రీడలను ఆడించే విధంగా విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది.

జీవో నం 63ని పట్టించుకోని వైనం

ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు ఆటలు ఆడించాలి. ఆరోగ్యం, పౌష్టికాహారం, పరిసరాల శుభ్రత అంశాలపై వ్యాయమ ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థుల ఆరోగ్యం, క్రీడలకు సంబంధించి జీవోనం 63ని ఏళ్ల కిందనే ప్రభుత్వాలు జారీచేశాయి. దీన్ని ఖచ్చితంగా అమలు చేయాలని అందులో పేర్కొంది. ప్రతీ పాఠశాలలో తప్పనిసరిగా వారంలో ఆరురోజుల పాటు విద్యార్థులకు వ్యాయమ,క్రీడ తరగతులు నిర్వహించాలి. మొదటి తరగతి నుండి 10 వతరగతి వరకు వారానికి ఎన్ని పిరియడ్‌లు పిల్లలకు కేటాయించాలో జీవోలో పేర్కొన్నారు. ఈ జీవోను పలు పాఠశాలలు తుచాతప్పకుండా పాటిస్తుంటే మరికొన్ని పాఠశాలలు నిమ్మకు నిరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయి. ఈ పాఠశాలలను తనిఖీలు చేయాల్సిన అధికారుల్లో స్పందన (తరువాయి 8వ పేజీలో..)





సంకష్టహర గణపతి ఆలయంలో స్పటిక లింగానికి పూజలు నిర్వహిస్తున్న పండితులు

శివోహం

» జిల్లాలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు » ముక్కంటి నామస్మరణతో మార్మోగిన ఆలయాలు
» అంతటా శివాలయాలకు పోటెత్తిన భక్తజనం » రోజంతా ఉపవాసం.. రాత్రంతా జాగరణ
» నేత్రపర్వంగా శివపార్వతుల కల్యాణం » నేడు పలు ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలో బుధవారం మహాశివరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉద యం నుంచే సమీపంలో ఉన్న ఆలయాలతోపాటు చుట్టుపక్కల ప్రాం తాల్లో ప్రసిద్ధి చెంది ఉన్న ఆలయాలకు భక్తులు తరలివెళ్లి 'హర..హర మహదేవ శంభోశంకర, నీలకంఠేశ్వరా నీ చల్లని చూపు మాపై ఉంచి అన్నిరకాల ఆటంకాలను తొలగిపోయేలా చేయా స్వామి' అంటూ లిం గం చుట్టూ ప్రదీక్షణలు చేస్తూ పూజలు నిర్వహించారు. కామారెడ్డి జిల్లాకేంద్రంలోని అతిపురాతనమైన క్షేత్రంగా పేరు ఉన్నటువంటి శివకే శవాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. మహా శివరాత్రి సందర్భంగా మహేశ్వరుడికి ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో మొదలుకొని 8గంటలకు ప్రాతఃకాల అభిషేకాలంకరణ పూజలు నిర్వహించి 8గంటల నుంచి భక్తులు సామూహిక అభిషేకాలు, రుద్రహోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివారికి మధ్యాహ్నకాల అభిషేకం, లక్ష బిల్వార్చన, పుష్పార్చన జరపబడింది. పండగ సందర్భంగా భక్తులు మహదేవుడికి ఇష్టమైన బిల్వపత్రాలచే, మల్లేపువ్వులతో, పంచామృతాలతో, అర్చనాభిషేకాలు జరిపి ఉపవాసాలు, శివనామ స్మరణలతో ఆ పార్వతీశుడికి భక్తితో జాగారాలు చేశారు. రాత్రి 11 గంటల నుంచి 12గంటలు లింగోద్భావ కాలం వరకు మహాహారతి ఇచ్చి మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. రాత్రి జాగరణ తెల్లవారువరకు భక్తులచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా ఆలయానికి ఉదయం 5 గంటల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి నాగభుషణుడు, నందివాహను డైన హరహర మహదేవుని నాగేంద్రహారయా త్రిలోచనాయ, భస్మాంగ రాగాయ మహేశ్వరాయ, నిత్యాయశుద్ధాయ దిగంబరాయ తస్మైనకారయ నమఃశివాయ అంటూ ఆ మహదేవున్ని ఆరాదించి అర్చనలు అభిషేకాలు కన్నుల పండుగగా నిర్వహించారు. హౌసింగ్ బోర్డు కాలనీలో గల సంకష్టహర మహ గణపతి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిం చారు. స్పటిక లింగానికి గంగవరపు ఆంజనేయ శర్మ పూజలు నిర్వహించారు. మృత్యుంజయుడైనటువంటి గంగాధరుడికి మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకోని ఉదయం 5 గంటల నుండి అష్టోత్తర కలషాభిషేకాలతో మొదలుకొని గ్రహమండేశ్వరుడైన స్వామి వారికి పంచామృతాలచే, బిల్వార్చనాలచే, మందారంలచే అష్టభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి భక్తులచే సాముహిక గందం, అష్ట, గంగ, బిల్వపత్రాలచే సామూహిక అర్చనాభిషేకాలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా ఈ ఆలయంలోనే ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్పటిక లింగాన్ని దర్శించుకోని భక్తులు పునీతులైనారు. ఈ గ్రహ మండలేశ్వరున్ని దర్శించుకుంటే అన్ని బాధలు తొలగుతాయని భక్తులు నమ్ముతారు. ముదాంగల్లిలోని (తరువాయి 8వ పేజీలో..)





వీరేశ్వరుని ఆలయంలో క్యూలైన్‌లో నిల్చున్న భక్తులు



శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న భక్తులు

ఫటా..ఫట్...

మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నాం

● వినోద ప్రత్యేకాధికారిణి కేజీబీవీ వేల్పూర్



ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థినులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తున్నాం

ఆంధ్రజ్యోతి: విద్యార్థినిలకు భోజనం, స్నాక్స్ ఏ విధంగా ఇస్తున్నారు?

ప్రత్యేక అధికారిణి: ప్రభుత్వ మెను ప్రకారం విద్యార్థినిలకు నాణ్యమైన స్నాక్స్ భోజనాన్ని అందిస్తున్నాం ప్రతీనెలలో 2వ, 4వ ఆదివారాలలో మాటన్, వారంలో నాలుగు సార్లు కోడిగుడ్లు ఇస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పాఠశాలలో ఎంత మంది విద్యార్థినిలు ఉన్నారు?

ప్రత్యేక అధికారిణి: 6నుంచి 10వ తరగతి వరకు మొత్తం 202 విద్యార్థినిలు ఉన్నారు. ఇందులో 10వ తరగతికి చెందిన 34మంది విద్యార్థినిలు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి: పదవ తరగతి విద్యార్థినిలకు రానున్న వార్షిక పరీక్షల దృష్ట్యా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా?

ప్రత్యేక అధికారిణి: పదవ తరగతి విద్యార్థినిలకు మార్చి 21న వార్షిక పరీక్షలు ఉన్నందున ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: విద్యార్థినిలకు ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాలు అందుతున్నాయా?

ప్రత్యేక అధికారిణి: విద్యార్థినిలకు ప్రభుత్వ పరంగా పుస్తకాలు, రెండు జతల యనిఫాంలు, రికార్డు బుక్స్‌లు, ఉలన్ బ్లాంకెట్లు అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: విద్యార్థినిలకు ఆరోగ్యపరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారా?

ప్రత్యేకఅధికారిణి: స్థానిక ఆరోగ్యకార్యకర్తలు, ఆశవర్కర్ల ద్వారా ప్రతీ వారంలో మూడు నుంచి నాలుగు సార్లు విద్యార్థినిలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఇస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఈ పాఠశాలలో గత కొన్నేళ్లుగా పదవ తరగతి విద్యార్థినిల ఉత్తీర్ణత శాతం ఏ విధంగా ఉంది?

ప్రత్యేక అధికారిణి: గత ఐదేళ్ళ నుంచి విద్యార్థినిలు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

ఆంధ్రజ్యోతి: పాఠశాలలో ఏమైన పోస్టులు ఖాళీగా ఉన్నాయా?

ప్రత్యేక అధికారిణి: పాఠశాలలో ఏఎన్ఎం పోస్టు ఖాళీగా ఉంది. ఎన్నికల కోడ్ ఉండడం వల్ల పోస్టు ఎంపిక ప్రక్రియ ఆగిపోయింది.

ఆంధ్రజ్యోతి: పాఠశాలలో సమస్యలు ఏమైనా ఉన్నాయా?

ప్రత్యేక అధికారిణి: పాఠశాలలో కొన్ని గదులకు కిటికీలు ఊడిపోయాయి. మూడు అదనపు గదుల నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. ఫ్లోరింగ్, ప్లాస్టరింగ్, కరెంటు వైరింగ్ బిగింపు పనులు జరగలేదు.

● (ఆంధ్రజ్యోతి, వేల్పూర్)

ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి



ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్, బోధన్ సబ్ కలెక్టర్

బోధన్‌రూరల్,ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): నేడు నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ అన్నారు. బుధవారం బోధన్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఎమ్మెల్సీ టీచర్స్ ఎన్నికలకు సంబంధించి 10కేంద్రాలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 11 పోలింగ్ కేంద్రాలను డివిజన్‌లో ఏర్పాటు చేశామని, 50నుండి 50మంది సిబ్బందిని నియమించినట్లు బోధన్ తహసీల్దార్ విఠల్ అడిషనల్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లు జరగవద్దని, ఎన్నికలను పకడ్బందిగా నిర్వహించాలని, ఎన్నికలు నిర్వహించే సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, వివిధ శాఖల సిబ్బంది తదితరులున్నారు.

ఆర్మూర్‌రూరల్: ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్ తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఉపాధ్యాయ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నిక లకు సంబంధించిన సామాగ్రిని ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అందజేశారు.డివిజన్ పరిధిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 13పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు మొత్తం 12వేల196 ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 8761, మహిళ ఓటర్లు 4335 ఉన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 16పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 1049ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 731, మహిళ ఓటర్లు 318 ఉన్నారన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి ఎస్సై స్థాయి అధికారితో పాటు ఆరుగురు పోలీస్ సిబ్బందిని నియమించామని, ఈవో, ఏపీవోలతో పాటు అదనంగా ఇద్దరు సహాయక సిబ్బంది నియమించామన్నారు. సిబ్బందిని, సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు చేరవేయడానికి ఐదు బస్సులను ఏర్పాటు చేసినట్టు ఆర్డీవో రాజాగౌడ్ తెలిపారు. ప్రతీఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రం లో జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన 154, 100 పోలీంగ్ బూత్‌లకు గురువారం పోలీం గ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర ఎన్నికల సామాగ్రితో చేరుకున్నారు. మండలంలో మొత్తం 321 ఓటర్లు ఉండగా అందులో ముగ్గురు పోస్టల్ బ్యాలెట్ వేయగా 301 మంది పట్టభద్రులు, 17 మంది టీచర్లు ఓటు హక్కును వినయోగించుకోనున్నట్లు పీవో ప్రమోద్ తెలిపారు. పోలీంగ్ సిబ్బందితో పాటు పోలీసులు కూడా బందోబస్తులో పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: పట్టభద్రుల శాసన మండలి ఎన్నిక నేడు జరగనుందున ఘన్‌పూర్‌లో కేటాయించిన పోలీంగ్ కేంద్రానికి సిబ్బంది, పోలీసులు బుధవారం సాయంత్రం ఎన్నికల సామాగ్రితో చేరుకున్నారు. జిల్లా కేంద్రం నుంచి రిటర్నింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు వారికికేటాయించిన పోలీంగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకున్నారు. పోలీంగ్ బూత్ లలో పోటీ చేసే అభ్యర్థుల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను కేంద్రంలో ఇప్పటికే ఏర్పాటు చేశారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండా తాగు నీటి సదుపాయం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

నవీపేట: నేడు జరగనున్న నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ వెంకట రమణ తెలిపారు. మండలంలోని జడ్పీ హెచ్ఎస్ బాలుర పాఠశాలలో 131 నెంబర్ గల పోలింగ్ కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 810మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఆయన పేర్కొన్నారు.ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు ఈ ఎన్నిక జరగనుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రం పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారని తహసీల్దార్ వివరించారు.

ఎడపల్లి: నేడు జరగనున్న నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ ధన్వాల్ తెలిపారు. మండలంలోని జడ్పీహెచ్ఎస్ తెలుగు మీడియం పాఠశాలలో 135 నెంబర్ గల పోలింగ్ కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 552 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఆయన పేర్కొన్నారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు ఈ ఎన్నిక జరగనుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రం పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారని తహసీల్దార్ వివరించారు.



అధికారులకు సూచనలు ఇస్తున్న ఆర్డీవో రాజాగౌడ్



ఏర్గట్లలో పోలీంగ్ బూత్‌కు చేరుకున్న సిబ్బంది పోలీసులు



పోలీంగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది

జుక్కల్: జుక్కల్ మండల కేంద్రంలో నేడు గురువారం రోజు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశామని జుక్కల్ ఎస్సై భువనేశ్వర్ తెలిపారు. పట్టాభద్రుల ఓట్లు 347, టీచర్ల ఓట్లు 17, రెండు పోలీంగ్ బూతులు ఏర్పాట్లు చేశామని ఆయన అన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఆయన అన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే వారు ఎన్నికల అధికారులతో సలహాలు ఆయన అన్నారు.

బీర్కూర్: ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బంధీగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి అధికారులు ఆదేశించారు. బుధవారం బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఆమె వెంట తహసీల్దార్ లత, ఎంపీడీవో భానుప్రకాష్ తదితరులు ఉన్నారు.

మద్నూర్: ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అధికారులకు సూచించారు. బుధవారం సాయంత్రం ఉమ్మడి మ ద్నూర్ మండలానికి వచ్చిన ఎన్నికల సామాగ్రిని ఆమె పరిశీలిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్య లు తీసుకున్నామని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా సాగే విధంగా అధి కారులు కృషి చేయాలని సూచించారు.

బోధన్ మున్సిపాలిటీ తనిఖీ

● పారిశుధ్య వాహనాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



పారిశుధ్య వాహనాలను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

బోధన్‌రూరల్,ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని మున్సిపాలిటీని బుధవారం అడిషనల్ కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పట్టణంలోని పారిశుధ్య వాహనాలను పరిశీలించారు. పట్టణంలో పారిశుధ్య వాహనాల వివరాలను కమిషనర్ వెంకట నారాయణను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ కోసం ఎన్ని వాహనాలు ఉన్నాయి. అందులో ఎన్ని పని చేస్తున్నాయో పూర్తి వివరాలను మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్యానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చిన్నచిన్న మరమ్మత్తులు ఉన్న వాహనాలను వెంటనే మరమ్మత్తులు చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బోధన్ పట్టణంలో నెలకొన్న సమస్యల గురించి కమిషనర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పారిశుధ్య విభాగంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పూర్తిస్థాయి చర్యలు చేపట్టాలన్నారు.

మల్లారెడ్డిలో గుడిసె దగ్ధం



దగ్ధమైన గుడిసె

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మల్లారెడ్డి చెరువు సమీపంలో బుధవారం గుర్తుతెలియని వ్యక్తులు పరిపూర్ణంకు చెందిన గుడిసె దగ్ధం చేశారు. దీంతో పరిపూర్ణం నూతన గృహ నిర్మాణానికి సంబంధించిన తలుపులు, కిటికీలతో పాటు ఇతర సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. సుమారు రూ.3లక్షల వరకు నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

నలుగురిపై ఎస్సీ, ఎస్టీ
అట్రాసిటి కేసు నమోదు

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): నందిపేట మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన కష్ప శ్యామ్, సకినం మధు, ఉప్పరి సాయిరెడ్డి, గుడ్ల ప్రకాష్‌లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్టు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు గోదావరి జిల్లా కొమరగిరి పట్నం గ్రామానికి చెందిన భూపతి నర్సింహామూర్తిని ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు పంపిస్తానని నమ్మబలికి అయిలాపూర్ గ్రామానికి చెందిన కష్ప శ్యామ్ డబ్బులు తీసుకున్నారన్నారు. డబ్బులు తీసుకున్నప్పటికీ తనను దుబాయికి పంపకపోవడంతో బాధితుడు భూపతి నర్సింహామూర్తి కష్ప శ్యామ్ వద్దకు వచ్చి డబ్బులు అడగగా కొంత డబ్బు ముట్టజెప్పాడు. మిగతా డబ్బుల కోసం ఇటీవల బాధితుడు శ్యామ్ వద్దకు రాగా బాధితుడిని బెదిరిస్తూ నీకు డబ్బులు ఇచ్చేది లేదు అంటు కులం పేరుతో దూషించారని శ్యామ్‌తో పాటు అతని స్నేహితుడు అయిలా పూర్ గ్రామానికి చెందిన సకినం మధు, ఉప్పరి సాయిరెడ్డి, గుడ్ల ప్రకాష్‌లు కూడా తనను కులం పేరుతో దూషించినట్టు భూపతి నర్సింహామూర్తి ఫిర్యాదు చేశారన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు నలుగురు వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చిరంజీవి తెలిపారు.

ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): జక్రాన్‌పల్లి మండలంలో బుధవారం మహాశివరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తులు భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. కలిగోట్ పుట్టశివాలయంలో దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి బారులుతీరారు. ప్రతీఏడాది ఈ పుట్టశివాలయంలో మహాశివరాత్రి వేడుకలను అంగరంగా వైభవంగా జరుగుతాయి. బుధవారం సాయంత్రం పుట్ట శివాలయం వద్ద రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు. జక్రాన్‌పల్లి, సికింద్రా పూర్, పడకల్, కేశ్‌పల్లి, బ్రా హ్మణ్ ఎల్లి, తొర్లికొండ, కొలిప్యాక్, నారాయణపేట్, మునిపల్లి గ్రామాల్లో ఆల యాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మహాశివ రాత్రి సందర్భంగా రాత్రి గురువారం తెల్లవారు జామున ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గురువారం ఆలయం వద్ద భక్తులు ఉపవాస దీక్షలు తీర్చుకుంటారు.కలిగోట్ పుట్ట శివాలయం వద్ద భక్తులు రద్దీ దృష్ట్యా ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రెంజల్: మండలంలోని ఉన్న శైవక్షేత్రాలు శివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో మారుమ్రోగాయి. మండల కేంద్రంతో పాటు తాడ్‌బిలోలి, సాటాపూర్, నీలా, కందకుర్తి, కళ్యాపూర్, దూపల్లి, వీరన్నగుట్ట, కూనేపల్లి గ్రామాలలో శివాలయాలు ఉదయం నుంచి భక్తులు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా శివుడిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.

ధర్పల్లి: మహాశివరాత్రి పర్వదినాన్ని మండల ప్రజలు భక్తిశ్రద్దలతో బుధవారం జరుపుకున్నారు. మండలంలోని అన్ని శివాలయాల్లో భక్తులు ఉదయం నుంచే దర్శనానికి బారులు తీరారు. ఉపవాస దీక్షలు చేపట్టారు. మండల కేంద్రంలోగల శివాలయంలో మాజీ ఎంపీపీ సారిక హన్మంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు, అభిషేకంలో పాల్గొన్నారు. మండల ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో శివపార్వతుల పల్లకిసేవా అత్యంత వైభవంగా నిర్వహించారు.

భీమ్‌గల్: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని నందిగల్లీలో గల నందీశ్వరాలయం భక్తుల శివనామస్మరణాలతో మారుమ్రోగింది. బుధవారం ఉదయం నుంచే భక్తులు బారులు తీరి నందీశ్వరాల యంలో మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి అర్చకుడు రామునాగేంద్ర ఆధ్వ ర్యంలో సుప్రభాతసేవ,అభిషేక కార్యక్రమంలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణాకి తలంబ్రాలను సమర్పించారు. అంగడిబజార్‌లో సర్వసమాజ్ భవనం వద్ద కమిటీ సభ్యులు డప్పువాయిద్యాలతో పల్లకిలో శివపార్వతులకు పట్టువస్త్రాలు, తలంబ్రాలను తీసుకువచ్చారు.అనంతరం రాత్రి శివపార్వతుల కళ్యాణం భజన బృందంచే భజనలు, అగ్నిగుండాలు, తదితర కార్యక్రమాలు చేపట్టారు. పండగను పురస్కరించుకొనిఆలయం వద్ద ఎస్సై ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు.

కమ్మర్‌పల్లి: మహా శివరాత్రి పర్వదిన వేడుకలను బుధవారం కమ్మర్‌పల్లి మండల ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధల తో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుండే మండలంలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. మండలంలోని ఉప్లూర్ గ్రామంలో కొలువుదీరిన స్వయంబులింగేశ్వరుడు శ్రీ బాల రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులు ఆలయం ఆవరణలో కోడె దూడల్ని తిప్పి, తలనీలాలు, నైవేద్యాలు సమర్పించి, స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. కొందరు భక్తులు తాము, తమపిల్లలు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటు బెల్లంతో తులాభారం చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

కోటగిరి: కోటగిరి, పొతంగల్ మండలాల్లో బుధవారం మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. శివ రాత్రిని పురస్కరించుకుని తెల్లవారు జామునే భక్తులు శివాలయాలకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయాల్లో శివ లింగానికి అభిషేకాలు, పత్రితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటగిరి మండలంలోని అడ్కస్ లింగమయ్య, ఎత్తొండ, కోటగిరి, పొతంగల్ మండలంలోని కారేగాం స్వయంభు మహాదేవ ఆలయం, పొతంగల్, సుంకిని, జల్లాపల్లి, రాంగంగానగర్ శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు ఈర్వంత్ పటేల్, వెంకటేశ్వర్‌రావు, వెంకాగౌడ్, రాము, లక్ష్మణ్, శివరాజ్, నాగనాథ్ పాల్గొన్నారు.

మెండోర: మహాశివరాత్రిని మండలంలోని పోచంపాడ్, వెల్కటూర్, బుస్సాపూర్,మెండోర,దూదిగాం గ్రామాలలో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పోచంపాడ్‌లో శ్రీరామ లింగేశ్వర స్వామిని వేకువజామున నుంచి అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. బుస్సాపూర్ గ్రా మంలో రాత్రిజరిగిన స్వామివారి కల్యాణంలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రంతోపాటు కుర్నాపల్లి, ఠాణాకలాన్, జానకంపేట గ్రామాలలో బుధవారం మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహా శివరాత్రిని పురస్కరించుకుని తెల్లవారు జామునే భక్తులు శివాలయాలకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయాల్లో శివలింగానికి అభిషేకాలు, పత్రితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జానకంపేట స్వయంభు శివాలయాన్ని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే, బీజేపి నాయకులు యెండల లక్ష్మీనారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో బుధ వారం ఉదయం శివరాత్రి ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహిం చారు. మండలంలోని వేల్పూర్,పచ్చలనడ్కుడ, అంక్సాపూర్, మోతె, పడిగెల, జాన్కంపేట్, కోమన్‌పల్లి, వెంకటాపూర్, కుకునూర్, అక్లూర్‌తో పాటు వివిధ గ్రామాల్లో శివాలయాల్లో భక్తులు శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంక్సాపూర్ పాదరాస లింగానికి అర్చనలు, అభిషేకం, బిల్వార్చన వంటి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మోతె రాజరాజేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకం, బిల్వార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.



కలిగోట్ పుట్టశివాలయంలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్న రెంజల్ శివాలయం



పోచంపాడ్‌లో గంగస్నానము చేస్తున్న భక్తులు

కందకుర్తి గోదావరిలో జారిపడి యువకుడి మృతి

● బర్ధీపూర్‌లో పండుగ పూట కుటుంబంలో విషాదఛాయలు




మృతుడు వర్ధన్

రెంజల్,ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): పండుగ పూట పవిత్ర స్నానం ఆచరించడానికి వచ్చిన ఓ భక్తుడు కానరాని లోకాలకు వెళ్లి పోవడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కన్న కొడుకు శివరాత్రి పర్వదినం రోజున గంగా స్నానం ఆచరించడానికి వెళ్లి వస్తానని తిరిగి రాకపోవడంతో కన్న తల్లిదండ్రులు ఆ శోకంతో నిండిపోయింది. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి త్రివేణి సంగమంలోని శివరాత్రి సందర్భంగా నదిలో పుణ్యస్నానం ఆచరించడానికి వచ్చిన నిజామాబాద్ జిల్లా బర్ధీపూర్ గ్రామానికి చెందిన వర్ధన్(23) అతని స్నేహితుడు విఘ్నేష్‌తో కలిసి గోదావరిలో స్నానం ఆచరించి మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన స్నేహితులు నదిలో స్నానం ఆచరించేందుకు దిగగా ప్రమాదవశాత్తు కాలు జారి వర్ధన్ నీట మునిగి మృతి చెందడంతో విఘ్నేష్ ప్రాణాలతో బయటపడ్డాడు. ఇంటి నుండి ఇద్దరు స్నేహితులు కలిసి వచ్చి పుణ్యక్షేత్రంలో పూజలు నిర్వహించుకుని తిరిగి వెళ్లాలని అనుకున్న స్నేహితులకు విధి వీరి పాలిట మృత్యువుగా వెంటాడింది. ఇద్దరు కలిసి నదిలో దిగగా ఒకరు మృతి చెంది బయటకు రాగా మరొకరు ప్రాణాలతో బయట పడడంతో స్నేహితుడిని పోగొట్టుకుని పుట్టెడు దు:ఖంలో ఉన్న విఘ్నేష్‌ను చూసి భక్తులు చలించిపోయారు. పవిత్రమైన శివరాత్రి రోజు మొక్కులు తీర్చుకునేందుకు రాక మృతువు ఒడిలోకి చేరడంతోకుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ సాయన్న జాలర్ల సాయంతో మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ సాయన్న తెలిపారు.

బెల్టు షాపులపై
పోలీసుల దాడి

బోధన్‌రూరల్,ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని ఊట్‌పల్లి, అమ్దాపూర్ తదితర గ్రామాలలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి బెల్టు షాపులలో నిల్వ ఉంచిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఊట్‌పల్లి, అమ్దాపూర్ గ్రామాల్లోని బెల్టు షాపులపై మంగళవారం రాత్రి దాడులు చేయగా సుమారు 20వేల రూపాయల గల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్ ఉన్నాయని పేర్కొన్నారు. మద్యం పట్టుకున్న షాపులపై కేసులు నమోదు చేశామన్నారు.

తాడ్‌బిలోలిలో ఒకరి అదృశ్యం



పోశెట్టి(ఫైల్)

రెంజల్,ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడ్‌బిలోలి గ్రామానికి చెందిన సాకినిగారి పోశెట్టి అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్ఐ సాయన్న తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాడ్‌బిలోలి గ్రామానికి చెందిన సాకినిగారి పోశెట్టి ఈ నెల 20న ఇంట్లో నుంచి వెళ్లిపోవడంతో చుట్టు పక్కల, బంధువుల వద్ద ఆచూకీ కోసం వెతుకగా ఎంతకు లభించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. కుమారుడు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయన్న తెలిపారు.

చికిత్స పొందుతూ బాలుడి మృతి



చార్విక్

భీమ్‌గల్, ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రానికి చెందిన కర్నె చార్విక్(3) చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఎస్సై మహేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కర్నె నిహారిక తన కుమారుడు చార్విక్‌తో కలిసి ఈనెల 19న ముచ్కూర్ గ్రామంలోని తన బంధువు ఇంట్లో జరిగే శుభకార్యానికి వెళ్లి అక్కడ ఆడుకుంటూ.. ప్రమాదవశాత్తు వేడి సాంబారు బోగోనిలో పడగా శరీరం పూర్తిగా కాలి తీవ్రగాయాలయ్యాయి. కాగా వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్టు ఎస్సై మహేష్ తెలిపారు.



ఉమా మహేశ్వరాలయంలో మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు



నందిగుట్టలో..



శంభునిగుడిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్..



నీల కంఠేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



శంభో శంకర

⏩ ఉమ్మడి జిల్లాలోని ఆలయాల్లో మార్మోగిన శివనామస్మరణ ⏩ భక్తిశ్రద్ధలతో శివారాధన
⏩ ఉపవాసం, జాగరణతో లింగోద్భవ పూజలు ⏩ ఉదయం నుంచే శివాలయాలకు భక్తుల రద్దీ

నిజామాబాద్ కల్చరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి):శంభో శంకర హర హర మహాదేవ అంటూ భక్తులు మహా శివరాత్రి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లా వ్యాప్తంగా శివాలయాలకు ఉదయం నుంచే భక్తులు పోటెత్తారు. ప్రసిద్ధ శైవక్షేత్రాల్లో ఉదయం నుంచే భక్తులు శివునికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రోచ్చరణలతో శివుడికి పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక బిల్వార్చన పూజలు చేశారు. ఆలయాల్లో ఉదయం ప్రారంభమైన అభిషేకాలు అర్ధరాత్రి లింగోద్భవ పూజల వరకు సాగాయి. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో అభిషేకాలతో పాటు జాగరణతో భక్తులు శివునికి పూజలు చేశారు. పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామాలు మొదలుకొని మండల, పట్టణాల్లో ఉన్న శివాలయాలు భక్తుల శివనామస్మరణతో మారుమోగాయి. శివుడికి ప్రదోషకాల పూజ అత్యంత శ్రేష్ఠం అని పండితులు పేర్కొనడంతో సాయంత్రం ఆలయాల్లో శివుడికి భక్తులు వివిధ రకాల పండ్ల రసాలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అర్ధ రాత్రి ప్రారంభమైన లింగోద్భవ పూజ వేకువజామున వరకు సాగింది. లింగోద్భవ పూజలో పాల్గొన్న భక్తులు శివనామస్మరణ, జాగరణ చేస్తూ అభిషేకాల్లో పాల్గొన్నారు. పలు ఆలయాల్లో ఉపవాస దీక్ష చేపట్టిన భక్తులకు స్వచ్ఛంద సంస్థలు, ధార్మిక సంస్థలు, దేవాదాయ ధర్మాదాయ శాఖ పండ్లను అందజేసింది.

● నీలకంఠేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తజనం

ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న నీలకంఠేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తజనం పోటెత్తారు. ఉదయం 3 గంటలకే ప్రారంభమైన శివరాత్రి మహాపూజ ప్రదోశ, లింగోద్భవ పూజల వరకు నిరంతరాయంగా అభిషేకాలు సాగాయి. వేద పండితులు రుద్ర నమక చమకము పఠించగా ఆలయ అర్చకులు మకరంద్ శాఖాయ్, సుహాస్ శాఖాయ్ శివునికి మహా శివరాత్రి పూజలు ప్రారంభించారు. భక్తుల చేత ఆలయ అర్చకులు సంకల్పాలు చెబుతూ శివునికి పంచామృత అభిషేకాలు నిర్వహిస్తూ ప్రత్యేక బిల్వార్చన పూజలు చేయించారు. అర్ధరాత్రి ఆలయంలో నిర్వహించిన లింగోద్భవ పూజలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీరాం రవీందర్ గుప్త పాల్గొని పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు జాగరణ కోసం సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ప్రసిద్ధ శైవక్షేత్రాలైన జిల్లా కేంద్రంలోని శంభు లింగేశ్వర ఆలయం, ఆత్మలింగేశ్వర ఆలయం, రాణాగల్లిలోని నగరేశ్వర ఆలయం, బ్రహ్మపురిలోని ఓంకారేశ్వర అన్నపూర్ణేశ్వర ఆలయం, కాశీవిశ్వేశ్వర ఆలయం, అమరేశ్వర ఆలయం, నందిగుట్ట శివాలయం, శ్రద్ధానంద్‌గంజ్‌లోని ఉమామహేశ్వర ఆలయం, ప్రగతి నగర్‌లోని మనోకామేశ్వర ఆలయం, మల్లారంలోని శివాలయం, బోధన్ ఏక చక్రేశ్వర ఆలయం, ఆర్మూర్‌లోని సిద్ధులగుట్ట, నందిపేట్ మండలంలోని ఉమ్మెడ గ్రామంలోని ఉమామహేశ్వర ఆలయం, కేదా రేశ్వర ఆలయం, కందకుర్తి శివాలయం, అంక్సాపూర్‌లోని పాదరస శివాలయం, పోచంపాడ్ శివాలయం, గుండారంలోని మహాశివా లయం, తదితర శివాలయాల్లో శివరాత్రి అభిషేకాలు, అర్చనలు శివ నామస్మరణలతో మార్మోగాయి.

● డిచ్‌పల్లి శివాలయాల్లో భక్తుల రద్దీ

డిచ్‌పల్లి: హర హర మహాదేవ.. శివ శివ.. శంభో శంకర నామ స్మరణలతో భక్తులు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధ వారం శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం తెల్లవారు జామున నుంచి రాత్రి వరకు ఆలయాల ప్రాంగణాలు శివ నామస్మరణలతో మార్మోగాయి. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని స్ఫటిక లింగేశ్వర స్వామి శివాలయంలో ఉదయం నుంచే భక్తుల రాక ప్రారంభం అయింది భక్తులు శివునికి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆలయానికి రంగురంగుల విద్యుత్ లైట్లు అమర్చడంతో విద్యుత్ కాంతులతో మెరిసిపోతుంది. ధర్మారం (బి) బ్రహ్మంగారి ఆలయంలో గల శివాలయం లో గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగ సముద్రం గ్రామ శివారులో గల శివాలయంలో పూజలు చేసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సాయంత్రం రథోత్సవ కార్యక్రమం జరిగింది. సుద్దపల్లి శివాలయం, బొమ్మల గుడి విజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఏడో పోలీస్ బెటాలియన్ కుటుంబ సభ్యులు హాజరై ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. లింగ సముద్రం గ్రామంలో జరిగిన రథోత్సవ కార్యక్రమానికి చుట్టూ పక్క గ్రామాల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

● బోధన్‌లో ఏకచక్రేశ్వరాలయానికి పోటెత్తిన భక్తజనం



బోధన్‌రూరల్: బోధన్‌లో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. బోధన్‌లోని ఏకచక్రేశ్వర ఆలయం భక్తులతో కిక్కిరిసింది. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోధన్ ఏకచక్రేశ్వర ఆలయానికి ఎంతో ప్రత్యేక విశిష్టత ఉండడంతో ఆలయంలోని శివలింగానికి ప్రత్యేక పూజలు చేసేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు కొసాగాయి. బోధన్ చుట్టు పక్కల గ్రామాల నుంచే కాక మహారాష్ట్ర ఇతర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శివనామ స్మరణతో ఆలయం మారుమ్రోగింది. సాలూర మండల కేంద్రం నుంచే కాక వివిధ గ్రామాల నుంచి శివాలయానికి పెద్ద ఎత్తున భక్తులు కాలినడకన తరలివచ్చారు. ఉదయం నుండి ఆలయంలో పూజలు చేసేందుకు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. ఆలయ ప్రాంగణంలో జాతర ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఛైర్మన్ హరికాంత్ చారి, నిర్వాహకులు, పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంకు సంధ్యదాము, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి దంపతులు, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, తహసీల్దార్ విఠల్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, నాగేశ్వర్ రావు, బీజేపీ రాష్ట్ర నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డిలతో పట్టణ ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణం

బోధన్ చక్రేశ్వర ఆలయం ప్రాంగణంలో మహ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతిఏటా ఆలయ ప్రాంగణంలో స్వామివారి కల్యాణం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. బుధవారం శివపార్వతుల కల్యాణం కమనీయంగా కొనసాగింది. శివపార్వతుల కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్‌లతో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నీల కంఠేశ్వరాలయం వద్ద జాతరలో..





నీల కంఠేశ్వరాలయంలో జ్యోతులు వెలిగిస్తున్న యువతి



బోధన్ శివాలయంలో బారులు తీరిన భక్తులు



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



శంభుని గుడి వద్ద దర్శనం కోసం క్యూ కట్టిన భక్తులు



శంభుని గుడిలో పూజలు చేస్తున్న భక్తులు



ధర్మారం బ్రహ్మంగారి ఆలయంలో భక్తుల రద్దీ



ప్రత్యేక అలంకరణలో స్వామి

కందకుర్తి త్రివేణి క్షేత్రానికి భక్తుల తాకిడి

రెంజల్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ క్షేత్రం శివనామస్మరణతో బుధవారం మార్మోగింది. అత్యంత పవిత్ర మాసమైన శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. వేకువజాము నుండి ఇతర జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుంచి భక్తులు వేల సంఖ్యలో త్రివేణి సంగమానికి వచ్చి గోదావరిలో స్నానాలు ఆచరించి పురాతన శివాలయంలో శివయ్యకు అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. శివున్ని పూజిస్తే శివ అనుగ్రహం కలుగుతుందని భక్తుల నమ్మకం. త్రివేణి సంగమ క్షేత్రమైన కందకుర్తి క్షేత్రంలో గోదావరి నది ఒడ్డున ఉన్న పురాతన శివాలయంలో శివుడిని పూజిస్తే కోరుకున్న కోర్కెలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. గోదావరి జలాలతో శివుడికి అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. శివుడికి ప్రతీ యేటా గంగాజలాలతో అభిషేకం నిర్వహించి మొక్కులు తీర్చుకుంటారు. కందకుర్తి గోదావరి త్రివేణి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది.



గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పట్టభద్రులారా.. ఓటు పదిలం!

మద్నూర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ ఉండటం తో ఓటర్లు తమ ఓటు హక్కును పదిలంగా వినియోగించుకోవాలని తహసీల్దార్ ముజీబ్ కోరారు. ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లకు భిన్నంగా జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ బ్యాలెట్ పద్దతిలో జరుగుతుందని అనేక మంది కొత్తగా ఓట ర్లుగా నమోదు కాగా ఓటు వేయడాఇకి పలు జాగ్రత్త లు పాటించాలి సూచించారు.

● పోలింగ్ బూత్ బయట మీ ఓటరు క్రమ సంఖ్యను చూసుకోండి.

●బూత్ లోపలికి వెళ్లే ముందు మీ పేరు చూసుకుని సంతకం చేయాలి.

● ఓటు వేయడానికి వెళ్లే సమయంలో ఎన్నికల కమిషన్ సూచించి ఏదైనా ఐడీ కార్డును వెంట తీసుకుపోవాలి.

● పోలింగ్ కేంద్రాలలో ఇచ్చే పెన్ను మాత్రమే వాడాలి.

● పోలింగ్ బూత్‌లో మీకు ఇచ్చిన బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థి పేరు, ఫోటో ఉంటుంది.

● మీరు మొదటి ప్రాధ్యాత ఇచ్చే అభ్యర్థికి ఎదురుగా ఉన్న బాక్సులో ఒకటి అని రాయాలి.

● ఇతర అభ్యర్థులకు కూడా మీరు నచ్చిన ప్రాధాన్యత ఓటు వేసుకోవచ్చు. 1, 2, 3 ఇలా నెంబర్ వేసి ఓటు వేసుకోవచ్చు.

ఓటర్లు చేయకూడని పనులు

● పోలింగ్ బూత్‌లో మీ సొంత పెన్ను వాడవద్దు.

● అభ్యర్థులు అందరికీ ఒకే నెంబర్ ఇవ్వవద్దు.

● బ్యాలెట్ పేపర్‌లోని బాక్సులో ఒకటి అని రాయవద్దు.

ఇంగ్లీష్ కూడా రాయవద్దు. కేవలం అంకెలు (1, 2, 3) అని మాత్రమే వేయాలి.

● ఎన్నికల సిబ్బంది చెప్పినట్లుగానే బ్యాలెట్ పేపర్‌ను ఫోల్డ్ చేయాలి. లేనిపక్షంలో ఓటు చెల్లదు.

● బ్యాలెట్‌ను ఖాళీగా వేయరాదు. ఇంక్ పెన్నుతో ప్రాధాన్యత నెంబర్‌ను రుద్దవద్దు.

● అభ్యర్థి పక్కన సూచించిన బాక్సు వద్ద కాకుండా ఇతర చోట్ల అంకెలు వేస్తే ఓటు చెల్లదు

● బ్యాలెట్ పేపర్‌లో (1,2, 3) అంకెల ప్రాధాన్యత ఆకుండా ఇతర నెంబర్లు వేస్తే ఓటు చెల్లదు.

పైన సూచించిన విధంగా పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని ఆయన కోరారు.



సిద్దులగుట్టపై శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి దంపతులు

శివనామస్మరణతో మార్మోగిన సిద్దులగుట్ట

● శివాలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

పెర్కిట్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పట్టణంలోని నవనాథ సిద్దులగుట్టపై భక్తులు పోటెత్తారు. బుధవారం ఉదయం నుంచి భక్తులు గుట్టపైకి విచ్చేసి శివాలయంలో సిద్దేశ్వరునికి దర్శనం చేసుకున్నారు. శివాలయంలో సిద్దేశ్వరునికి బిల్వార్చన, అభిషేకం, అర్చనలు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి శివాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి దంపతులకు పట్టుశాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అలాగే ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పి.వినయ్ కుమార్‌రెడ్డి సిద్దులగుట్ట శివాలయంలో పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ ఛైర్మన్ సాయిబాబాగౌడ్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. పట్టణంలోని నాగలింగేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి దర్శించుకున్నారు. పట్టణంలోని జిరాయత్‌నగర్‌లో గల శివాలయంలో ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శివునికి అభిషేకాలు నిర్వహించారు.

బాదం ఆకుపై మహాదేవుని ప్రతిమ

మద్నూర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : మద్నూర్‌లో చిత్రలేఖ ఉపాధ్యాయుడు గతంలో రావి, బాదాం ఆకులను కత్తిరించి చిత్రాలు వేయడం పలు వురిని ఆకర్షిస్తుంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో చిత్రలేఖ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బాల్ కిషన్ బుధవారం బాదం ఆకుపై మహాదేవుని ప్రతిమను గీసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి పలు రకాల చిత్రాలను గీస్తున్న ఆర్ట్ ఉపాధ్యా యునికి పలువురు అభినందనలు తెలుపుతున్నారు. గతంలో పండ్లు, కూరగాయలు రకరకాల వాటితో బొమ్మలు గీయడం జరిగింది. ఈ విధంగా చిత్రాలు గీయడంతో అవీ పలువురిని ఆకట్టుకుంటున్నాయి.



బాదం ఆకుపై శివుని ప్రతిమ కత్తిరించిన దృశ్యం

త్రిలింగ రామేశ్వరాలయంలో ఎమ్మెల్యే పూజలు



ప్రత్యేకపూజలు చేస్తున్న దృశ్యం

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అతిపురాతన శైవ క్షేత్రమైన నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్‌లో గల త్రిలింగ రామేశ్వరాలయాన్ని బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మె ల్యే మదన్‌మోహన్‌రావు దర్శించుకుని ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు వేయి ఏళ్ల చరిత్ర గల అతి పురాతనమైన ఈ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ ఆలయం వద్ద నాలు గు రోజుల పాటు జరిగే ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయని తెలి పా రు. పరిసర మండలాల, వివిధ జిల్లాలకు చెందిన వేలాది మంది భక్తు లు ఈ ఆలయాన్ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలుగజేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, నాయకులు రామచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిష్టయ్య, ఇమామ్‌తో పాటు ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

డోంగ్లీలో శివనామ సప్తాహ



కార్యక్రమంలో భజన చేస్తున్న దృశ్యం

మద్నూర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : డోంగ్లీ మండలం కుర్లా గ్రామంలో బుధవారం అఖండ శివనామ సప్తాహ పూజామహోత్సవంలో ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివనామ సప్తాహ కార్యక్రమం కుర్ల గ్రామస్తులు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే భజన కార్యక్రమంలో పాల్గొని పలువురిని ఆకర్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమశివుని ఆశీస్సులతో అందరూ బాగుండాలని కోరారు. ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో భజన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, దీంతో గ్రామంలో ఐకమత్యం ఏర్పడుతుందని అన్నారు. ఆయనతో పాటు గజానంద్ దేశాయి గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న పుస్తెలతాడు అందజేత



పుస్తెలతాడును అందిస్తున్న పోలీసులు

కామారెడ్డిటౌన్,ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం సింగరాయపల్లి గ్రామానికి చెందిన చిన్నం వెంకటలక్ష్మీకి బుధవారం మూడు తులాల పుస్తెలతాడును అందించినట్లు సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. కామారెడ్డికి కిరాణదుకాణంలో గత సోమవారం వస్తువులు తీసుకునేందుకు వచ్చిన వెంకటలక్ష్మీ ఆమె చేతి పర్సులో పెట్టుకున్న మూడుతులాల పుస్తెల తాడు పోగొట్టుకుంది. ఇంటికివెళ్లిన తర్వాత విషయాన్ని గమనించి పోలీసుస్టేషన్‌లో బాధితులు సమాచారం అందించారు. సీసీకెమెరాలను పరిశీలించగా సిరికొండ మండలానికి చెందిన భూక్యకాశీరాం, భూక్యరంభ అనే దంపతులకు పుస్తెలతాడు దొరికినట్లుగా గుర్తించారు. వారిని పిలిపించి అడుగడంతో పుస్తెల తాడును అప్పగించారని తెలిపారు. పుస్తెలతాడును తీసుకుని వచ్చి అందించిన కాశీరాందంపతులను, కేసు ఛేదించిన సిబ్బందిని అభినందించినట్లు సీఐ తెలిపారు.

కుంటలో పడి మహిళ మృతి

లింగంపేట, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మోతె గ్రామానికి చెందిన పాగాల సంగవ్వ (53) గ్రామానికి సమీపంలోని కుంటలో పడి మృతిచెందినట్లు ఎస్సై వెంకట్‌రావు తెలిపారు. సంగవ్వ కొన్ని రోజులుగా దగ్గుదమ్ముతో బాధపడుతుందని ఎల్లారెడ్డి, కామారెడ్డిలలోని ప్రయివేటు ఆసుపత్రులలోను వైద్యం చేయించినా తగ్గకపోవడంతో మానసికంగా బాధపడుతూ మతిస్థిమితం కోల్పోయిందని మంగళవారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయి గ్రామసమీపంలోని కుంటలో పడి కొట్టుకుంటుండగా ఆమె కొడుకు కిషన్ వెతుక్కుంటు వెళ్లగా సత్తారి రాములు చూసి చెప్పగా ఇద్దరు కలిసి కుంటలో నుంచి తీసి ఇంటికి తీసుకురాగా కొనఊపిరితో ఉన్న సంగవ్వ రాత్రి మృతిచెందినట్లు ఆమె భర్త భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సురేందర్‌రెడ్డికి మద్దతు తెలపండి

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్



ఓటర్లతో ఫోన్‌లో మాట్లాడుతున్న దృశ్యం

నిజాంసాగర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): గ్రాడ్యుయేట్ ఓటర్లు సురేందర్ రెడ్డికి మద్దతు పలకండి అంటూ మండల పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల పార్టీ కార్యాలయంలో పిట్లం, నిజాంసాగర్, మహమ్మద్‌నగర్ మండలాల మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు షికోడి మనోజ్‌కుమార్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోటీలో ఉన్న సురేందర్ రెడ్డికి మండలంలో ఉన్న గ్రాడ్యుయేట్‌లు మద్దతు పలికి అమూల్యమైన ఓటు వేయాలని ఫోన్‌లో గ్రాడ్యుయేట్లకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీగా సురేందర్ రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైతే అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. గ్రాడ్యుయేటర్లందరూ మీ అమూల్యమైన ఓటును సురేందర్ రెడ్డికి వేయాలని వారు సూచించారు. సమావేశంలో నాయకులు లక్ష్మయ్య బలరాం అంజయ్య రాములు రవీందర్ సంతోష్ తదితరులు ఉన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి మృతి

తాడ్వాయి, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడ్వాయి గ్రామానికి చెందిన హనుమంతోల్ల స్రవంతి (40) పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామానికి చెందిన స్రవంతి ఇంట్లో కుటుంబకలహాల కారణంగా పురుగుల మందు తాగి మరణించినట్లు పోలీసులు తెలిపారు. గురువారం పురుగుల మందు తాగగా వెంటనే కొడుకు లక్ష్మణ్ కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అనంతరం డాక్టర్లు చూసి మెరుగైన చికిత్స కోసం ఎల్లారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్ళమని సూచించారు. అక్కడి నుంచి నిజామాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లగా బుధవారం మృతిచెందినట్లు కుమారుడు నితీష్ తెలిపారు. లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా శివరాత్రి ఉత్సవాలు



పూజల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పోచారం



భిక్కనూరు శ్రీ సిద్ధరామేశ్వర ఆలయంలో భక్తుల తాకిడి



నీలకంఠేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణం

దోమకొండ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి):మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో గల ఆలయాల్లో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శివరాంమందిర్ ఆలయంలో ఉదయం నుంచే భక్తులు అభిషేకాలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎదురుకోల్లు, గంగాన్నపూర్ణసమేత, విశ్వేశ్వర స్వామివారి కల్యాణోత్సవం అశ్వవాహనంపై స్వామివారి ఊరేగింపు, రాత్రి నిషిపూజ, దిష్టికుంభాలు స్వామివారి రథారోహణ, గంగన్నపూర్ణ సమేత, విశ్వేశ్వర స్వామి, సీతారామచంద్రస్వామి వార్లు రథములపై బయలుదేరుట కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్సై స్రవంతి సిబ్బందితో కలసి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గడికోటలోని శివాలయంలో భక్తులు దర్శించుకున్నారు. భిక్కనూర్ సీఐ సంపత్‌కుమార్, దోమకొండ ఎస్సై స్రవంతి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండ అంజయ్య, కార్యనిర్వహణాధికారి ప్రభు, గడికోట మేనేజర్ బాబ్జి, సూపర్‌వైజర్లు మనోజ్‌కుమార్, గణేష్ యాదవ్ పాల్గొన్నారు.

పిట్లం : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తుల శివనామ స్మరణతో మారుమోగాయి. భక్తులు ఉదయం నుంచే శివాలయాలకు చేరుకొని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పిట్లంలో శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తుల పూజల కోసం పచ్చ తోరణాలతో ఆలయాన్ని అలంకరించారు.

పాల్గొన్న సలహాదారులు పోచారం...

నసురుల్లాబాద్ : బీర్కూర్ మండల పరిధిలోని నారాయణపూర్ క్యాంప్ శివాలయాన్ని, నసురుల్లాబాద్ మండలం దుర్కి శివారులోని సోమలింగాల దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సోమేశ్వర్ గ్రామం శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. దుర్కి శివారులోని సోమలింగేశ్వరలో, మైలారం రాజరాజేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించారు.

మద్నూర్ : మండల కేంద్రంలోని ఆర్యసమాజ్ మందిరంలో బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పండుగలు మన సాంస్కృతిక చైతన్యంలో అంతర్భాగమని అన్నారు. కార్యక్రమంలో సోపాన్, రణవీర్, అజయ్, దిగంబర్, ఆర్య సమాజ్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఉమ్మడి మద్నూర్ మండలంలోని శివాలయాలు, శైవక్షేత్రాలు ఆ పరమశివుడి నామస్మరణతో మారుమోగాయి. మండల కేంద్రంలోని సోమలింగేశ్వర ఆలయం, మల్లేశ్వర మందిరం, డోంగ్లి మండలంలోని రాచన్న ఆలయంలో శివరాత్రి వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలతో పాటు శివపార్వతుల కల్యాణాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. మండల కేంద్రంలోని అతి ప్రాచీన కాలము నాటి 26 స్తంభాల శివాలయంలో నంది విగ్రహం పెద్దదిగాను, శివలింగం చిన్నదిగా ఉండడంతో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. సోమలింగేశ్వర ఆలయం వద్ద భక్తులకు పండ్లు అందజేశారు.

లింగంపేట : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండంలోని పలు గ్రామాలలో బుధవారం భక్తులు శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని లింగంపేటలోని నగరేశ్వర ఆలయం, జోగినాథ ఆలయం, రామాలయంలోని శివాలయంతో పాటు శెట్పల్లిలోని శంబుని ఆలయం, అయ్యపల్లిలోని ప్రభుస్వామి ఆలయం, కొర్పోల్‌లోని హరిహర దేవాలయం, మెంగారంలోని రాజరాజేశ్వర ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. భక్తులు ఉదయం నుంచి పూజలు చేశారు. శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహించారు.

మాచారెడ్డి :మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పాల్వంచ మండలంలోని బండరామేశ్వర్‌పల్లి గ్రామంలో శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో శివనామస్మరణతో మారుమోగింది. కాకతీయుల కాలంలో నిర్మించిన ఆలయం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. స్వామివారికి అర్చనలు, అభిషేకాలు, హారతులు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణమహోత్సవం కన్నుల పండుగా అంగరంగ వైభవంగా వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ఓడిబియ్యం పోసి మొక్కులు సమర్పించారు. మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు, పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె రమేష్‌గౌడ్‌లతో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

బీర్కూర్ : మండల వ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదిన వేడుకలను ప్రజలు ఉపవాస దీక్షలతో జరుపుకున్నారు. హరహర మహాదేవ, శంభో శంకర శివనామస్మరణతో శైవక్షేత్రాలు మార్మోగాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంలోని జోడు లింగేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని మహా దేవుణ్ణి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఉపవాస దీక్ష విరమణ సందర్భంగా ఆలయ సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఎల్లారెడ్డి: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని నీలకంఠేశ్వర ఆలయంలో ఉదయం నుంచి భక్తులు అభిషేకాలు అర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో భక్తులతో కిటకిటలాడింది. అనంతరం ఆలయ పూజారి సంగప్ప శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు శివాలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే బడ్జెట్లో ఆలయానికి నిధులు కేటాయించి అభివృద్ధికి కృషిచేస్తానని భక్తుల సమక్షంలో తెలిపారు. అనంతరం ఆయనకు ఆలయ కమిటీ సత్కరించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు భక్తులు భారీఎత్తున తరలి వచ్చారు.

భిక్కనూరు : దక్షిణకాశీగా బాసిల్లుతున్న కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలకేంద్రంలోని శ్రీ సిద్ధరామేశ్వర ఆలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివనామస్మరణతో మారుమోగింది. మహాశివరాత్రి సందర్భంగా బుధవారం స్వామివారిని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా తీరొక్కపూలతో, విభూతితో అందంగా అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వ హించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు ఆల యానికి చేరుకుని క్యూలైన్లలో నిలబడి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున అభిషేకాలను నిర్వ హించారు. ఈ మేరకు భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు, సిబ్బంది, పోలీసులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయ మూల బావి వద్ద సాయంత్రం భక్తులు ఉపవాసం ఉన్న భక్తులు స్నానమాచరించి పండ్లు ఆరగించారు. కాగా ఆలయ ప్రాంగణంలోని కోనేరులో పెద్దఎత్తున దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి, ఆలయ అభివృద్ధికి భక్తులు పెద్దఎత్తున విరాళాలను అందజేశారు. కాగా ఆలయంలో భక్తుల రద్దీ దృష్ట్యా భిక్కనూరు గురుకుల పాఠశాల, శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు క్యూలైన్ల వద్ద నిలబడి భక్తులకు ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా మండలకేంద్రంలోని నగరేశ్వర ఆలయం, కాచాపూర్‌లోని విశ్వేశ్వర ఆలయం, కంచర్ల లోని పురాతన శివాలయంతో పాటుగా స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



బండరామేశ్వర్‌పల్లిలో స్వామివారి కల్యాణం



శివరాంమందిర్ ఆలయంలో ఎస్సైని సన్మానిస్తున్న సభ్యులు



శెట్పల్లిలో శివపార్వతుల కల్యాణ దృశ్యం

శివోహం..

(5వ పేజీ తరువాయి)

పురాతన గుడి అయిన విశేశ్వరాలయంలో శివరాత్రి సందర్భంగా లింగానికి ప్రత్యేక పూజలు, అర్చనాభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఉదయం నుంచి ఉపవాసాలు చేసి లింగోద్భావ సమయం వరకు శివరాధనలో భక్తులు మునిగిపోయారు. లింగోద్భావ సమయంలో నీలకంఠునికి మంగళ హారతులు సమర్పించారు. ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పరిసరాలలో ఉన్న యువకులు, కాలనీ ప్రజలు, భక్తులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పంచముఖి, ప్రసన్న వెంకటేశ్వర స్వామి, గోపాల్ స్వామి రోడ్డులోని వీరలేశ్వరాలయంలో, ఐదు గుళ్ల ఆలయంలో, విద్యానగర్ శివాలయంలో, అశోక్‌నగర్‌లోని స్నేహపూరి కాలనీలో నీలకంఠేశ్వరాలయంలో, హౌజింగ్‌బోర్డు కాలనీలోని శారదాదేవి ఆలయంలో, ఇల్చిపూర్ సరస్వతీ మాత ఆలయంతోపాటు కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి రాజరాజేశ్వర ఆలయంతోపాటు ఆయా గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో శివరాత్రి మహోత్సవం సందర్భంగా గరళకంఠునికి ప్రత్యేక పూజలు అర్చనాభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ ముక్కంటి పరమశివుడు జ్యోతిర్లింగంగా ఆవిర్భవించిన పరమ పవిత్ర దినమే మహా శివరాత్రి అని, సృష్టి, స్థితికారకుల్లో గొప్పవాడెవరో వాదులాడుకునే సమయంలో లయకారుడైన శివుడు ఆద్యాం తాలు లేని తేజో లింగ రూపంలో ఉద్భవించి వివాదానికి తెరదించడని తెలిపారు.పలు ఆలయాల్లో ఆది దంపతులు పార్వతి, పరమేశ్వరుల కల్యాణం నిర్వహించారు.

క్రీడలతోనే ఆరోగ్యమస్తు!

(5వ పేజీ తరువాయి)

లేదనే విమర్శలు లేకపోలేదు.

● **పలు క్రీడలతో ఆరోగ్యానికి ఎంతో మేలు**

కబడ్డీ, ఖోఖో,పుట్‌బాల్ క్రీడల వల్ల శరీర దృఢత్వంతో పాటు రక్త ప్రసరణ వృద్ధి అవుతుందని వైద్యనిపుణులు పేర్కోంటున్నారు. శరీరం నుంచి మలినాలు చెమట రూపంలో త్వరగా బయటకు వెళ్ళడంతో పాటు ఎముకలు ధృడంగా తయారవుతాయి. రక్తంలోకి ఆక్సిజన్ వెళ్లె శాతం పెరిగి శరీర ప్రతిస్పందనలు మెరుగుపడతాయి. ముఖ్యంగా మనవ శరీరానికి పునాదులంటి కాళ్లు ఎక్కువగా ధృడంగా తయారయి ఎంతటి కఠినతరమైన పనిని అయిన చేసేందుకు వీలుగా ఉంటుంది. టేబుల్ టెన్నిస్,వాలిబాల్,బాస్కెట్‌బాల్ క్రీడల వల్ల శరీరానికి మనస్సుకు మధ్య సమన్వయం పెరగడమే కాకుండా చేతులు, చాతి,పోట్టకు మంచి వ్యాయమం అందుతుంది. లక్ష్యంపై గురి పెట్టడం సైతం అలవడుతుంది. రన్నింగ్‌తో శరీరంలోని అన్ని అవయవాలకు ఎంతో మేలు జరుగుతుంది. గుండె,ఊపిరితిత్తుల పని సామర్థ్యం ,రక్తప్రసరణ తీరు మెరుగుపడడంతో పాటు చురుకుదనం పెరుగుతుంది.ఇక చదరంగం,క్యారమ్స్ లాంటి ఇండోర్ ఆటలతో సైతం మెదడు చురుకుగా పనిచేస్తుంది.శరీర భాగాల మధ్య సమన్వయం పెరుగుతుంది.లక్ష్యాన్ని గురిపెట్టగల పరిస్థితులు అలవాటు అవడంతో పాటు ఆలోచన శక్తి రెట్టింపు అవుతుంది.విద్యార్థులకు క్రీడలను దూరం చేసి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒకేచోట కుర్చోని చదివిస్తే ఇంటర్,డిగ్రీ స్థాయికి వచ్చే సరికి ఊబకాయం వచ్చే అవకాశాలు ఉంటాయని వైద్యులు పేర్కోంటున్నారు. ఇలాంటి వారిలో మధుమేహం, అధిక రక్తపోటు వచ్చే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌కు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులు

కామారెడ్డిటౌన్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం గర్గుల్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన ఝాన్సీరాణి, రక్షితలు సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎల్లయ్య తెలిపారు. బోల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో గురువారం జరగబోయే ఎగ్జిబిషన్‌లో పాల్గొంటారని తెలిపారు. శుక్రవారం ఉత్తమ ప్రతిభ కనభరిచిన విద్యార్థులకు బహు మతులు అందించనున్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎల్లారెడ్డి ఆర్డీవో

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని గోపాల్‌పేట్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ పరిశీలించారు. మండలంలో 350 మంది పట్ట భద్రులు, 21 మంది ఉపాధ్యాయులు ఓటర్లుగా ఉన్నట్టు ఎన్నికల ప్రొసిడింగ్ అధికారి శ్రీహిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలలో 4 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 4 ఉపాధ్యాయుల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి నట్టు తెలిపారు. డివిజన్లో 2655 మంది పట్టభద్రులు ఓటర్లు ఉన్నట్టు, అందులో పురుష ఓటర్లు 2022 మంది, మహిళా ఓటర్లు 633 మంది ఉన్నట్టు తెలిపారు.



తహసీల్దార్‌తో మాట్లాడుతున్న ఆర్డీవో

అలాగే డివిజన్లో 163 మంది ఉపాధ్యాయులు ఓటర్లు ఉన్నట్టు, అందులో పురుష ఓటర్లు 109 మంది, మహిళా ఓటర్లు 54 మంది ఉన్నట్టు ఆయన తెలిపారు. ఎల్లారెడ్డి డివిజన్లో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ శ్రీనివాసరావు ఉన్నారు.

రోకలితో బాది తల్లిని చంపిన కొడుకు



మృతురాలు(ఫైల్)

పిట్లం, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆస్తి తగాదాలతో కొడుకు తల్లిని రోకలితో కొట్టి హత్యచేసిన ఘటన కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పిట్లంకు చెందిన సాబేరాబేగం (60)కు నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. 2021లో రెండోకుమారుడు సాదుల్, మూడోకుమారుడు ముజీబ్ మధ్య ఆస్తి విషయంలో ఘర్షణపడ్డారు. ఈ గొడవలో ముజీబ్‌ను సాదుల్ కత్తితో పొడవడంతో అతనిపై మర్డర్ కేసు నమోదైంది. మర్డర్ కేసు ప్రస్తుతం కోర్టులో ఉంది. ఈ కేసులో నిందితుడైన సాదుల్ అమ్మను రాజీ కావాలని కోరగా.. తల్లి సాబేరాబేగం ఒప్పుకోలేదు. దీంతో సాదుల్ తల్లితో ఘర్షణ పడి మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో సాబేరాబేగం తలపై రోకలి దుడ్డుతో బాదాడు. ఆమె తలకు బలమైన గాయం కావడంతో నిజమాబాద్‌లోని మెట్రో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై రాజు తెలిపారు. మృతురాలి పెద్దకొడుకు ఖాదర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భక్తుల పాదయాత్ర



బీర్కూర్ నుంచి పాదయాత్ర చేపడుతున్న భక్తులు

బీర్కూర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా బీర్కూర్‌కు చెందిన భక్తులు పాదయాత్ర చేపట్టారు. బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాల్లోని ప్రధాన ఆలయాలకు వెళ్లి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన 10 మంది భక్తులు ఉపవాస దీక్షలతో మండల కేంద్రంలోని జోడులింగేశ్వర స్వామి ఆలయంలో మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అక్కడి నుంచి పాదయాత్ర చేపట్టారు. జోడు లింగేశ్వర ఆలయం నుంచి ప్రారంభమైన పాదయాత్ర తెలంగాణ తిరుమల దేవస్థానం, దత్తాత్రేయ స్వామి ఆలయం, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ రామా లయం, సాయిబాబా ఆలయం, సోమేశ్వర ఆలయం మీదుగా బసవేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంది. ప్రతీ ఏడాదిలాగే ఈ సారి పాదయాత్ర చేపట్టినట్లు గురుస్వామి సుధాకర్‌యాదవ్ తెలిపారు.

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	110	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

